కాంగ్రెస్‌ను నమ్మితే కష్టాలే

- కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి
- ఎస్ఎన్ఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మంత్రి కుమారై ప్రత్యూష

వనపర్తి : 22వ వార్డులో ప్రచారం చేస్తున్న మంత్రి కుమారై ప్రత్యూష

వనపర్తి, నవంబర్ 19 : వనపర్తి బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని 22వ వార్డులో మంత్రి కుమారై ప్రత్యూష, జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు గట్టుయాదవ్, అలాగే శ్రీనివాసపురం 9వ వార్డులో బీఆర్ఎస్ నాయకుడు తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ బోర్డు సభ్యుడు తిరుమల మహేశ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు దేవర్ల నర్సింహలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కుమారై ప్రత్యూష మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్‌రెడ్డిపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న అసత్య ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. ఈ పదేండ్ల నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనబడుతుందన్నారు. జిల్లా ఏర్పాటుతో మంత్రి నిరంజన్‌రెడ్డి వనపర్తి అభివృద్ధిని పరుగెత్తించారన్నారు. అందుకే మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డికి అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందే అహంకారంతో రైతులకు మూడు గంటల విద్యుత్ చాలంటూ మాట్లాడిన కాంగ్రెస్ నేతను నమ్మితే నిండా ముంచుతారని, అభివృద్ధిలో వందేళ్లు వెనక్కి పోతామనే విషయం మర్చిపోవద్దన్నారు. బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్ష్మయ్య, కౌన్సిలర్లు బండారు కృష్ణ, పాకనాటి కృష్ణ, కంచెరవి, మీడియా కన్వీనర్ నందిమళ్ల అశోక్, నాయకులు కోళ్ల వెంకటేశ్, ఉంగ్లం తిరుమల్, కృష్ణ, శేఖర్, రహీమ్, మెకానిక్ శ్రీను, గులాంఖాదర్, మహ్మద్, జహంగీర్, నందిమళ్ల రమేశ్, దస్తగిరి, చీర్ల విష్ణు, గౌస్, యాదయ్య, బాలయ్య, జోహెబ్, గోవర్ధన్, శారద, భాగమ్మ, లక్ష్మమ్మ, శాంతమ్మ, లలితమ్మ పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో సింగిరెడ్డి వాసంతి

వనపర్తి, నవంబర్ 19 : పట్టణంలోని పీర్లగుట్ట ప్రాంతంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్‌తో కలిసి సింగిరెడ్డి వాసంతి ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి చూసి మరోసారి మంత్రి నిరంజన్‌రెడ్డిని ఆశీర్వదించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. పట్టణంలోని రోడ్ల విస్తరణ, కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజ్‌లు, నిరుపేదలకు డబుల్‌బెడ్రూం అందించారన్నారు. కార్యక్రమంలో రమేశ్, ఆశోక్, గిరి పాల్గొన్నారు.

గోపాల్‌పేటలో..

గోపాల్‌పేట, నవంబర్ 19 : గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లోని ఆయా గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ సర్కార్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన పథకాలు ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న కేసీఆర్ సర్కార్‌ను మరోమారు అధికారంలోకి తెచ్చుకునేందుకు కారు గుర్తుపై ఓటు వేసి, వనపర్తి జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆముదాల కుంట, జింకల్‌బీడుతండా, కర్నమయ్య కుంటతండా, లక్ష్మీదేవిపల్లిలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ మంద తిరుపతిరెడ్డి, సర్పంచ్ శంకర్‌నాయక్, భాగ్యలక్ష్మీ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గువ్వల రాములు, రైతుబంధు సమితి గ్రామాధ్యక్షుడు శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు వడ్డెమాన్ రవి, సోషల్ మీడియా కన్వీనర్ బొగ్గు శివకుమార్, గ్రామాధ్యక్షుడు హనుమంత్‌నాయక్, శివుడు నాయక్, వార్డు సభ్యులు నాగయ్య, నాయకులు వర్నె రాజు, జగన్‌నాయక్, బంగారయ్య, మల్లయ్య, తిరుపతయ్య, బొక్కలయ్య పాల్గొన్నారు.

పెద్దమందడిలో..

పెద్దమందడి, నవంబర్ 19 : త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్ నాయకులు ఓటర్లను కోరారు. ఆదివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అమ్మపల్లి తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వనపర్తి : ప్రచారం చేస్తున్న సింగిరెడ్డి వాసంతి

ఆముదాల కుంటతండాలో ప్రచారం చేస్తున్న నాయకులు

పెద్దమందడిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

బీఆర్ఎస్ గెలిస్తే బతుకులు బాగుంటయ్

- సింగిరెడ్డి వాసంతి

సింగిరెడ్డి వాసంతికి స్వాగతం పలుకుతున్న ప్రజలు

వనపర్తి, నవంబర్ 19 : నాడు జతుకుదెరువు కోసం వలస పోయిన ఈ ప్రాంతంలోకి నేడు బతుకుదెరువు కోసం ఇతర రాష్ట్రాల ప్రజలు వలస వచ్చే పరిస్థితి వచ్చిందని సింగిరెడ్డి వాసంతి పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని 26వ వార్డులో నక్క రాజు ఆధ్వర్యంలో 300 మహిళలు, యువకులు సింగిరెడ్డి వాసంతి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఒకప్పుడు నీటి వసతి లేక ప్రభుత్వాలు పట్టించుకొక ప్రజలు ముంబాయి, హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు వలసలు పోయారన్నారు. కానీ నేడు తెలంగాణ వచ్చిన తరువాత నిరంజన్‌రెడ్డి సారథ్యంలో ఈ ప్రాంతం రూపురేఖలు మారిపోయాయన్నారు. గ్రామాల్లో చెరువులు నీళ్లతో కళకళలాడుతున్నాయని, కాల్వల్లో నీళ్లు పారుతున్నాయని, 24 గంటల విద్యుత్ వస్తున్నదని, ఎక్కడ చూసినా ధాన్యం కుప్పలు కనిపిస్తున్నాయన్నారు. మన ప్రాంతం ఎంతగా అభివృద్ధి చెందిందో ప్రజలు గుర్తించాలన్నారు. మరోసారి నిరంజన్‌రెడ్డి గెలిస్తే ఈ ప్రాంత ప్రజల బతుకులు బాగుంటయన్నారు. నిరంజన్‌రెడ్డి చెప్పినవన్నీ చేశారని, కాంగ్రెస్, బీజేపీ వాళ్లు మాటమీద నిలబడేవాళ్లు కాదన్నారు. ఆ పార్టీలను గెలిపిస్తే ఆ పార్టీలే గెలుస్తాయి కానీ, బీఆర్ఎస్ గెలిస్తే ప్రజలు గెలుస్తారని, ప్రజల బతుకులు మారుతాయన్నారు. వనపర్తి ఎమ్మెల్యేగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈనెల 30వ తేదీన జరుగే పోలింగ్ కేంద్రాల్లో కారుగుర్తు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, ఆర్టీఏ డైరెక్టర్ ఆవుల రమేశ్, సింగిల్‌విండ్ వైస్‌చైర్మన్ పోతులపల్లి రాజు, కౌన్సిలర్ జంపన్న, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, సురేందర్, బాలస్వామి, శ్రీనివాసులు, వార్డుప్రజలు, యువకులు పాల్గొన్నారు.

రెండో ర్యాండమైజేషన్ విజయవంతం

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, నవంబర్ 19 : వనపర్తి నియోజకవర్గంలో ఈవీఎం, వీవీ ప్యాట్ల రెండో ర్యాండమైజేషన్ విజయవంతమైందని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఆదివారం ఐడీవోసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వనపర్తి జిల్లా సాధారణ ఎన్నికల పరిశీలకుడు సోమేశ్ మిశ్రా, జిల్లా ఎన్నికల అధికారి తేజస్‌నంద్‌లాల్ పవార్ సమక్షంలో నిర్వహించిన ఆన్‌లైన్ వెబ్ ద్వారా ఈవీఎం, వీవీ ప్యాట్ల రెండో ర్యాండమైజేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఈవీఎం, వీవీ ప్యాట్ల రెండో ర్యాండమైజేషన్ పూర్తి చేశామని, అందుకు సంబంధించిన నియోజకవర్గంలో మొత్తం 296 పోలింగ్ కేంద్రాలకు 370 కంట్రోల్ యూనిట్లు, 370 బ్యాలెట్ యూనిట్లు, 414 వీవీ ప్యాట్లు కేటాయించామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు అధికారులకు సహకరించాలని తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి రిటర్నింగ్ అధికారి తిరుపతిరావు, అధికారులు, నాయకులు ఉన్నారు.

ఆయా పార్టీల నాయకులతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్

నియోజకవర్గ అభివృద్ధే మంత్రి ధ్యేయం

- నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి

బీఆర్ఎస్‌లో చేరుతున్న బీజేపీ నాయకులు

ఖిల్లాఘణపురం, నవంబర్ 19 : వనపర్తి నియోజకవర్గ అభివృద్ధే వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ధ్యేయమని నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రమోద్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముందుగా ఆయన పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి నిరంజన్‌రెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం చైర్మన్‌గా ఉంటూ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, మంత్రిగా చేసిన అభివృద్ధిని గమనించిన ప్రజలు 2018లో భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించుకున్నారని, మంత్రి గెలిచిన మరుక్షణం నుంచే ఉత్సాహంతో మంత్రి నిరంజన్‌రెడ్డి నియోజకవర్గాన్ని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీని ఇచ్చి మంత్రి గెలుపులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. బీఆర్ఎస్ నాయకులు, పార్టీలో చేరిన వారు ఉన్నారు.

నమూనా బ్యాలెట్ల పంపిణీ

రాబోయే ఎన్నికల నేపథ్యంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు నమూనా బ్యాలెట్ ఈవీఎంలను అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకొని మరింత అభివృద్ధిని సాధించుకుందామన్నారు. బ్యాలెట్‌లోని కారు గుర్తుకు ఓటు వేసి మంత్రిని గెలిపించుకుందామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సామ్యనాయక్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రాళ్లకృష్ణయ్య, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, విక్రమ్, భూమయ్య, మల్లేశ్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో పద్దులకు/వేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

PLOT FOR SALE

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794